నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
మంగళవారం,28 మే 2024

మాజీ మంత్రి యెర్నేని సీతాదేవి సేవలు చిరస్మరణీయం

ముదినేపల్లి,మేజర్ న్యూస్: ముదినేపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుండి టిడిపి అభ్యర్థిగా రెండుసార్లు గెలుపొంది విద్యాశాఖ మంత్రిగా పనిచేసి నియోజకవర్గంలో ఆమె చేసిన అభివృద్ధి చిరస్మరణీయమని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు చల్లగుళ్ళ శోభనాద్రి చౌదరి , నియోజకవర్గ పార్టీ అధ్యక్షులు వీరమల్లు నరసింహారావు పేర్కొన్నారు. యెర్నేని సీతాదేవి హైదరాబాదులో గుండెపోటుతో మృతి చెందడంపై ముదినేపల్లి మండలంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఆమె ముదినేపల్లి మండలానికి ప్రభుత్వ జూనియర్ కళాశాల తీసుకురావడం,బస్టాండ్, పోలరాజ్ కాలువ ప్రధాన వంతెన, ప్రధాన రహదారుల నిర్మాణం,మండల పరిషత్,తాహసిల్దార్ కార్యాలయాల నిర్మాణం,సంక్షేమ అభివృద్ధిపై దృష్టి సారించి పేదలకు ఆమె విశేష సేవలందించారు. ఆమె మృతికి నాయకులు చలసాని జగన్మోహన్రావు,వీరమల్లు సత్యనారాయణ,కొడాలి వినోద్,కోడూరు శేషుబాబు,దావు నాగరాజు,బొప్పన సుందరరామయ్య,బండి సత్యనారాయణ,పోసిన పాండురంగారావు ,కార్యకర్తలు సంతాపం వ్యక్తం చేశారు.

1న ఉమ్మడి ప.గో.జిల్లా జడ్పి సమావేశం

ఏలూరు,మేజర్న్యూస్: ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం జూన్, 1వ తేదీన ఏలూరు లోని జిల్లా పరిషత్ సమావేశం మందిరం లో నిర్వహించడం జరుగుతుందని జిల్లా పరిషత్ సీఈఓ కె. సుబ్బారావు ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి జిల్లా ప్రజా పరిషత్ అధ్యక్షు లు ఘంటా పద్మశ్రీ అధ్యక్షత వహిస్తారని, సమావేశానికి జిల్లా పరిషత్ సభ్యులు, జిల్లా అధికారులు, ప్రభృతులు హాజరుకావాలని సుబ్బారావు విజ్ఞప్తి చేశారు.

పారపాట్లకు తావులేకుండా ఓట్ల లెక్కింపు

- శిక్షణా కార్యక్రమంలో సిబ్బందికి జిల్లా కలెక్టర్ ఆదేశం

ఏలూరు,మేజర్న్యూస్: ఎటువంటిపొరపాట్లకు తావులే కుండా ఓట్ల లెక్కింపు చేయాలనీ జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ కౌంటింగ్ సిబ్బందిని ఆదేశించారు. స్థానిక రామచంద్ర ఇంజనీరింగ్ కాలేజ్‌లో సోమవారం ఎన్నికల ఓట్ల లెక్కింపుసిబ్బందికినిర్వహించినశిక్షణా కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి, ఐ టి డిఏ ప్రాజెక్ట్ అధికారి సూర్యతేజ,డిఆర్ఓ డి.పుష్పమణి, రిటర్నింగ్ అధికారులతో కలిసికలెక్టర్ప్రసన్న వెంకటేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏలూరులోని సర్.సి.ఆర్.రెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో జూన్ 4వ తేదీన ఉదయం7 గంటల నుండి ప్రారంభమ వుతుందన్నారు. ఓట్ల లెక్కింపునకు 14 టేబుల్స్ఏర్పాటు చేయడం జరుగు తుందని, ఓట్ల సంఖ్యను బట్టి 16 నుండి 21 రౌండ్ల వరకు కౌంటింగ్ ఉంటుందన్నారు.పోస్టల్ బ్యాలెట్ ఓట్ల లెక్కింపులో ఎన్నికల కమిషన్ స్పష్టమైన ఆదేశాలు జారీ చేసిందని,వాటిని సిబ్బందికి శిక్షణలోతెలియ జేయడమే కాక,శిక్షణాప్రదేశంలో ప్రాక్టికల్ శిక్షణ నిమిత్తం డెమో కూడా నిర్వహిస్తున్నామన్నారు.సిబ్బంది తమ సందేహాలను శిక్షణా అధికారి చక్రపాణిని అడిగి నివృత్తి చేసుకోవాల న్నారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ కె.సుబ్బా రావు,ఏలూరుఆర్డీఓలుఎన్.ఎస్.కె.ఖాజావలి ,కె.అద్దయ్య ,వై.భవానీశంకర,జిల్లాపంచాయతిఅధికారితూతిక శ్రీనివా స విశ్వనాధ్, ముక్కంటి, ఏలూరు నగర పాలక సంస్థ కమీషనర్ ఎస్. వెంకటకృష్ణ, వివిధ శాఖల అధికారులు, కౌంటింగ్‌సిబ్బంది,ప్రభృతులు పాల్గొన్నారు.

ఓట్ల లెక్కింపును విజయవంతం చేయాలి

- కేంద్ర ఎన్నికల కమీషనర్ రాజీవ్ కుమార్

భీమవరం,మేజర్న్యూస్: జూన్4వ తేదీ జరుగనున్న ఓట్ల లెక్కింపుకార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిం చేందుకు అవసరమైన ముందస్తు ఏర్పాట్లను పగడ్బం దీగా చేసుకోవాలని భారత ప్రధాన ఎన్నికల కమీషనరు రాజీవ్ కుమార్ ఆదేశించారు. ఎన్నికల ఫలితాల ప్రకటన విషయంలో ఏమాత్రం జాప్యం చేయకుండా భారత ఎన్నికల సంఘం మార్గ దర్శకాలను పాటిస్తూ త్వరితగతిన ఖచ్చితమైన ఫలితాలను ప్రకటించాలన్నారు. 5 దశల్లో ఎన్నికలు జరిగిన రాష్ట్రాల సీఈవోలు, జిల్లాల ఎన్నికల అధికారులతో ఎలక్షన్ కమీషనర్లు జ్ఞానేష్ కుమార్,డా.సుఖ్బీర్ సింగ్‌లతో కలసి సోమవారం ప్రధాన ఎన్నికల కమీషనర్ రాజీవ్ కుమార్ వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి,ఓట్ల లెక్కింపుకు చేస్తున్న ఏర్పాట్లను సమీక్షించారు. జిల్లా కలెక్టరేటు వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టరు,జిల్లా ఎన్నికల అధికారి సమిత్ కుమార్ పాల్గొన్నారు. జిల్లాలో జూన్ 4వ తేదీన చేపట్టనున్న ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమం ప్రశాంతవాతావరణంలో నిర్వహించేందుకు పక్కా ప్రణాళికతో చర్యలు తీసుకుంటున్నామని, కౌంటింగు సంబంధించిన శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని ప్రధాన ఎన్నికల సంఘం కమీషనరు రాజీవ్ కుమార్‌కి,జిల్లా కలెక్టరు సుమిత్ కుమార్ వివరించారు.వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టరు,జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్,ఐటి డిప్యూటీ డైరెక్టరు బొప్పన బాలయ్య,డిప్యూటీ తహశీల్దారు యం.సన్యాసి రావు తదితరులు పాల్గొన్నారు.

స్ట్రాంగ్ రూమ్ భద్రతా చర్యలను పరిశీలించిన జిల్లా ఎస్‌పి

ఏలూరు,మేజర్న్యూస్: ఏలూరుసి.అర్.రెడ్డి ఇంజినీరింగ్ కళాశాలలో ఈవిఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్ భద్రతా చర్యలను ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి సోమవారం పరిశీలించారు. 24గంటలు పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలతో బందోబస్తు విధులు,సిసి కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ. ప్రతి స్ట్రాంగ్ రూమ్, పరిసరాలలో సిసి టివి కెమెరాలతో ప్రత్యేక నిఘా స్ట్రాంగ్‌రూమ్‌ల వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులకు,సిబ్బందికిపలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యేవరకు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సమర్థవంతంగా విధులు నిర్వర్తించాలి. స్ట్రాంగ్ రూమ్‌కి నలువైపులా పోలీస్ పటిష్ట భద్రత ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లాలోని పోలీసు అధికారులు ఆకస్మిక తనిఖీలు చేపడుతూ గార్డ్ సిబ్బందిని నిరంతరం అప్రమత్తం చేయాలని జిల్లా ఎస్పీ ఆదేశాలు ఇచ్చారు.

కలెక్టరేట్ ఉద్యోగి ఆత్మహత్య

ఏలూరు,మేజర్ న్యూస్: స్థానిక తూర్పు వీధిలో ఆయనకు సంబంధించిన రూమ్‌లో ఆదివారం రాత్రి ఉరివేసుకొని ప్రభుత్వ ఉద్యోగి అనుమానస్పద స్థితిలో మృతి చెందాడు. ఆయన శాస్త్రి కాలనీలో కుటుంబ సభ్యులతో నివశిస్తున్నాడు. మృతుడు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పోలవరం భూ సేకరణ విభాగంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న యడ్లపల్లి వికాస్ (31) గా గుర్తించారు. కుటుంబ సభ్యులతో అర్ధ రాత్రి ఫోన్‌లో మాట్లాడిన అనంతరం ఈ చర్యకు పాలుపడ్డాడు. వారికి అనుమానం వచ్చి రూమ్ తలుపులు బద్దలు కొట్టి చూసి అతడిని ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.అప్పటకేమృతిచెందినట్లు డాక్టర్ తెలిపారు. కాగా వికాస్ కుటుంబ పరమైనసమస్యలుఉన్నట్లు సమాచారం. కేసును 1టౌన్ ఎస్ఐ నవీన్ కుమార్ దర్యాప్తు చేస్తున్నారు.

మల్లన్న సన్నిధిలో డిప్యూటీ సీఎం 'కొట్టు' దంపతులు

తాడేపల్లిగూడెం,మేజర్న్యూస్ : డి ప్యూటీ సీ ఎం,దే వదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ దంపతులు శ్రీశైలం శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వార్లను సోమవారం దర్శించుకున్నారు. వారితోపాటు మరికొంతమంది మల్లన్న దర్శనం చేసుకున్నారు. పోలింగ్ అనంతరం తొలిసారిగా మంత్రి కొట్టు మల్లన్న దర్శనార్థం శ్రీశైలం వెళ్లారు. ఆదివారం రాత్రికి అక్కడకు చేరుకున్న ఆయన సోమవారం తెల్లవారుజామున శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామివార్లను దర్శించుకున్నారు. మల్లన్నకు అభిషేకాలు, భ్రమరాంబిక అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించారు. ప్రధాన అర్చకులు, వేద పండితుల నుంచి వేదాశీర్వచనాలు అందుకున్నారు. మంత్రి కొట్టు దంపతులతో పాటు మల్లన్న ను దర్శించుకున్న వారిలో శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డు ప్రత్యేక ఆహ్వానితులు కొట్టు నాగేంద్ర, సిజిఎఫ్ కమిటీ మెంబర్ కర్రి భాస్కరరావు, దృశ్య కళల కార్పొరేషన్ డైరెక్టర్ మానికొండ వెంకటేశ్వరరావు, బండారు నాగు తదితరులు ఉన్నారు.

దాడి చేసిన వ్యక్తిపై రౌడీ షీట్ తెరవాలి

- డి.ఎస్.పికి వినతి పత్రం సమర్పించిన ఎల్‌బి చర్ల గ్రామస్తులు

నరసాపురం,మేజర్న్యూస్ : కత్తితో దాడి చేసిన కళ్యాణపై రౌడీ షీట్ తెరవాలని, కఠిన చర్యలు తీసుకోవాలని ఎల్‌బి చర్ల గ్రామస్తులు సోమవారం నరసాపురం డిఎస్పి జి.శ్రీనివాస్‌కు వినతి పత్రం అందజేశారు. వీరికి జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీకృష్ణ (చిన్న) మద్దతు పలికారు. గ్రామస్తులు మాట్లాడుతూ ఈ నెల 25వ తేదీన ఎల్ బి చర్ల గ్రామంలో ఉల్లంపర్తి కళ్యాణ్ అనే యువకుడు కత్తితో గ్రామానికి చెందిన కంచర్ల యుగంధర్, మణికంఠ, రామకృష్ణ లను కొబ్బరి బొండాలు నరికే కత్తితో దాడి చేసాడన్నారు.దాడిలో తీవ్ర గాయమైన యుగంధర్ ప్రస్తుతం నరసాపురంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం పొందుతున్నాడన్నారు. నిందితుడు బాధితులపై అక్రమ కేసులు పెట్టి బెదిరిస్తున్నాడన్నారు. శాంతిభద్రతలు విఘాతం కలగడానికి కళ్యాణ్ కారణంగా అన్నారు. అన్నదమ్ముల కలిసి ఉన్న గ్రామస్థులు మధ్య చిచ్చు పెట్టడన్నారు . ఎలక్షన్ కోడ్ సైతం లెక్కచేయకుండా హత్యయత్నం ప్రయత్నం చేశాడని, ఇదే యువకుడు నేర చరిత్ర కలిగిన వ్యక్తి అని, పలు జాతరలో ఇలాగే వివాదాలు లేపడన్నారు. కళ్యాణపై హత్యాయత్నం కేసు నమోదు చేసి రౌడీషీట్ తెరిచి రిమాండ్‌కు పంపి, కౌన్సిలింగ్ ఇవ్వాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో యర్రంశెట్టి హరి,గుబ్బల భాను, సంగాని లక్ష్మణ స్వామి, కటకంశెట్టి మామాజీ, బొడ్డు ఆశిష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టు అశోక్ కుటుంబానికి అండగా ఉంటాం

చింతలపూడి,మేజర్ న్యూస్: ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన జర్నలిస్ట్ అశోక్ వర్ధన్ సంతాప సభలో అధికారులు,ప్రజా సంఘాల నాయకులు,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు భరోసా ఇచ్చారు. ఇటీవల ఏలూరు టైమ్స్ జర్నలిస్ట్ అశోక్ వర్ధన్ అనారోగ్యంతో కాలం చేశారు. ఆయన సంతాప సభ కార్యక్రమం సోమవారం చింతలపూడి మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ వైస్ ప్రెసిడెంట్,ప్రింట్ మీడియా అధ్యక్షుడు ఎస్‌కె అజాద్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల పరిషత్ అధ్యక్షుడు డా.బి రాంబాబు ,మండల పరిషత్ అభివృద్ధి అధికారి చిన్న రాట్నాలు మాట్లాడుతూ సమాజంలో ప్రజలకి ప్రభుత్వానికి వారధి లుగా పని చేసే జర్నలిస్టులకు అండగా ఉంటాం అని అన్నారు. మానవతా సంస్థ ముఖ్య సభ్యులు సోమ శేఖర్, ఎ.అప్పారావు, మదర్ థెరిస్సా ఫౌండేషన్ చైర్మన్ తూము విజయ్ కుమార్,వివిధ పార్టీల,ప్రజా సంఘాల నాయకులు సూర్య కుమార్,బాబు,తాటి అప్పారావు,బి.నాగ భూషణం, శేష గిరిరావు ,రెవెన్యూ అసోసియేషన్ అధ్యక్షుడు ముత్యాలరావు, డా.బిఆర్ అంబేద్కర్ అభ్యుదయ సంఘం నాయకుడు కె.నాగేశ్వరావు,ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ అజాద్, ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ నియోజకవర్గ అధ్యక్షుడు,జిల్లా కోశాధికారి కె.నాగ చిన్నారావు తదితరులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో మానవతా,మదర్ థెరిస్సా ఫౌండేషన్,వి ఆర్ వో అసోసియేషన్,ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు దాతల సాయంతో రూ.54వేలు ఆర్థిక సాయం, రెవెన్యూ శాఖ నుండి 100 కేజీల బియ్యం ఎండిఓ రాట్నాలు,ఎంపీపీ రాంబాబు అందించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ షకీలా,ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు కిషోర్ వీరయ్య,ము త్తేశ్వరావు,లక్ష్మణ్ ,ఖలీల్,సూరిబాబు, కృపావరం,దాస్, సంజయ్,నత్త వెంకటేశ్వరరావు బాలు,రాంబాబు,సునీల్,పాషి, పలు సంఘాల నాయకులు గురవయ్య,సత్తి బాబు,అబ్రర్ హుస్సేన్, విఆర్‌వోలుపాల్గొన్నారు.

బాధితుడికి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నేత సురేష్ పరామర్శ

నరసాపురం,మేజర్ న్యూస్: మండలంలోని ఎల్.బి.చర్ల పంచాయితీ, బైనపాలెం లో ఉల్లంపర్తి కళ్యాణ్ ఇంటి ముందు రోడ్డు మీదుగా అత్యంత వేగంగా వెళుతున్న కంచర్ల మణికంఠను ఆపి అంత స్పీడుగా ఎందుకు వెళుతున్నావు ఇండ్ల మధ్య ఉన్న రోడ్డు కదా ఎన్ని మార్లు చెప్పాలి అని అడిగినందుకు మణికంఠ ఆవేశమునకు లోనై తన తండ్రిని తన సోదరుని, మరికొంత మందిని పిలిచి ఉల్లంపర్తి కళ్యాణ్ పై దాడికి దిగగా అడ్డు వచ్చిన తన భార్యపైన కూడా అసభ్యకరంగా ప్రవర్తించి,కులం పేరుతో దుశించి, ఇరువురిపై దాడి చేయగా జరిగిన ఘర్షణలో గాయాలయ్యి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడిని సోమవారం ఎమ్మార్పిఎస్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, సిసిఆర్ జిల్లా ప్రతినిధి తెన్నేటి సురేష్ మాదిగ పరామర్శించారు.

ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దళితుల గ్రామం ఇండ్ల మధ్యలో నుండి ఉన్న రోడ్డులో ఎన్ని మారులు చెప్పినా వినకుండా పదే పదే అత్యంత వేగంగా వెళ్లడం,మాదిగలనే చిన్న చూపు, కుల అహంకారమేనని ఆయన అన్నారు. ఆయనతోపాటు డివిజన్ అధ్యక్షులు మెట్టపల్లి సుందర్ సింగ్ మాదిగ, ఎమ్మార్పిఎస్ సీనియర్ నాయకులు ముస్కుడి రాజ శేఖర్ మాదిగ, చాట్ల స్టాలిన్ మాదిగ, నర్సాపురం మండల కార్యదర్శి చెట్టుం చిట్టిబాబు మాదిగ ఉన్నారు.

దెందులూరు స్ట్రాంగ్ రూమ్‌లను తనిఖీచేసిన జెసి

ఏలూరు,మేజర్న్యూస్: దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ ఈవీఎంలు భద్రపరిచిన స్ట్రాంగ్ రూంల వద్ద భద్రతను జాయింట్ కలెక్టర్,దెందులూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి బి.లావణ్య వేణి సోమవారం తనిఖీచేశారు. ఏలూరు లోని సర్. సి.ఆర్. ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఈవీఎంల స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రతను జేసీ పరిశీలించారు.ఈ సందర్భంగా జేసీ లావణ్యవేణి మాట్లాడుతూ ఎన్నికలసంఘంఆదేశాలమేరకు ప్రతీ రోజు స్ట్రాంగ్ రూమ్‌వద్ద భద్రతను పరిశీలించవలసి ఉందన్నారు. ఈవీఎంలకు తలుపులకు వేసిన తాళాలను, తాళాలకున్న సీళ్లను,సీసీ కెమెరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం సందర్శకుల రిజిష్టర్‌లో జేసీ సంతకం చేశారు.

షిల్టు తొలగింపు పనులు పారదర్శకంగా జరగాలి

- చైర్ పర్సన్ శ్రీ వెంకటరమణ

నర్సాపురం,మేజర్న్యూస్: పట్టణ లోని డ్రైన్ లనుండి సిల్ట్ తొలగించే పనులు పారదర్శకంగా జరిగేలా అధికారులు చర్యలు చేపట్టాలని మున్సిపల్ చైర్ పర్సన్ బర్రె శ్రీ వెంకటరమణ అన్నారు. సోమవారంమున్సిపల్ అత్యవసర సమావేశంనిర్వహించారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున అత్యవసర పనులు మినహా మిగిలిన వాటిని చేయకూడదన్నారు. వర్షాకాలం సమీపిస్తున్నందున జిల్లా ఉన్నతాధికారుల అనుమతితో సోమవారం నుండి పనులు చేపడుతున్నట్టు తెలిపారు. స్థానిక కౌన్సిలర్లు కూడా దగ్గర ఉండి పనులు పర్యవేక్షించాలన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ డాక్టర్ కే వెంకటేశ్వరరావు మాట్లాడుతూ షిల్ట్ తొలగింపు పనులు అత్యవసరం కాబట్టి వర్షాకాలంలో పట్టణంలోని ప్రధాన రోడ్లు ముంపునకు గురి కాకుండా ఉన్నతాధికారుల అనుమతితో పనులు చేపడుతున్నామన్నారు. ఈ సందర్భంగాకౌన్సిలర్ బొమ్మిడి సూర్య కుమారి మాట్లాడుతూ ఇంటికి పైప్ లైన్ కనెక్షన్ ఇప్పిస్తానని మున్సిపాలిటీకి చెందిన వ్యక్తి డబ్బులు తీసుకుని మున్సిపాలిటీకి జమ చేయలేదని ఆ వ్యక్తిపై చర్యలు తీసుకోవాలన్నారు. పట్టణంలో పారిశుధ్యం, ఇతర సమస్యలపైఇండిపెండెంట్ కౌన్సిలర్ కోటిపల్లి సురేష్, పతివాడ పద్మ, తదితరులు మాట్లాడారు.

వేసవి శిక్షణా శిబిరంలో సూర్య చంద్ర నక్షత్రాలపై అవగాహన

నరసాపురం,మేజర్ న్యూస్ : ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయం నందు ఉదయం 8 గంటల నుండి 11:30 గంటల వరకు జరుగుతున్న వేసవిజ్ఞానం శిక్షణ తరగతులు లో భాగంగా సోమవారం బార్క్ శాస్త్రవేత్త రంగినీడి సుబ్బారావు పిల్లలకు సైన్స్ పై అవగాహన కల్పించారు. సూర్యుడు, చంద్రుడు,నక్షత్రాలు, విశ్వం గురించి పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. తోట శ్రీనివాస్ చిత్రలేఖనం, తమరపు కృష్ణ కరాటేలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో సుధీర్ మోహన్, సూర్యం బాబు , ప్రవీణ్, జీవన్ కుమార్,పొన్నాడ సుబ్రహ్మణ్యం,శ్రీనివాస్ ,పిల్లలతల్లి దండ్రులు పాల్గొన్నారు. ఈశిక్షణతరగతులనుపిల్లలు ఉపయోగించుకొనవల సిందిగా గ్రేడ్ వన్ లైబ్రరీయన్ కె జె ఎస్ ఎల్ కుమారి తెలిపారు.

కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ ఇచ్చిన ఆర్డీవో అచ్యుత అంబరీష్

నరసాపురం,మేజర్ న్యూస్: అసెంబ్లీ నియోజకవర్గానికి జూన్ 4 వ తేదీన నిర్వహించనున్న కౌంటింగ్ విధానంపై సిబ్బందికి శిక్షణ తరగతులు నరసాపురం రిటర్నింగ్ అధికారి, రెవెన్యూ డివిజనల్ అధికారి డాక్టర్ ఎంఅచ్యుతఅంబరీష్ అధ్యక్షతన స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆర్డీవో మాట్లాడుతూ జూన్ 4న ఉదయం 6 గంటలకు భీమవరం విష్ణు కళాశాల వద్ద ఏర్పాటు చేసిన కౌంటింగ్ సెంటర్‌కు సిబ్బంది చేరుకోవాలన్నారు. ఏడు గంటలకు స్ట్రాంగ్ రూమ్ తాళాలు తెరిచి ఈవీఎంలు కౌంటింగ్ సెంటర్ కు చేరుకుంటాయని ఎనిమిది గంటలకు పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్,ఈవీఎంల కౌంటింగ్ 8:15 నుండి ప్రారంభం అవుతుందని ఆయనఅన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ డా:కె.వెంకటేశ్వరరావు, తాసిల్దారులు ఎస్ఎస్ ఎస్ ప్రసాద్,బి.ఆర్.ఎస్ భాస్కర్‌సూపర్వైజర్లు, సహాయ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

జవహర్ లాల్ నెహ్రూకు ఘన నివాళులు

ఏలూరు,మేజర్ న్యూస్: ప్రధమ,మాజీ ప్రధాని స్వర్గీయ పండిట్ జవహర్ లాల్ నెహ్రు 60 వ వర్ధంతి కార్యక్రమం ఏలూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ నందు కాంగ్రెస్ జిల్లా కమిటీ అధ్యక్షులు రాజనాల రామ్ మోహన్ రావు ఆధ్వర్యంలో జరిగింది. నెహ్రు చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. దేశానికి పంచవర్ష ప్రణాళిక ప్రవేశపెట్టి ఈ దేశాభివృద్ధికి ఎనలేని సేవలు అంధుచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి దండుబోయిన చంద్ర శేఖర్, కె ఎస్ ఎన్ మూర్తి, ఎమ్ సూర్యనారాయణ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

శ్రీరాట్నాలమ్మవారి హుండీల ఆదాయం రూ.11.77లక్షలు

పెదవేగి,మేజర్ న్యూస్: పెదవేగి మండలం రాట్నాలకుంట శ్రీరాట్నాలమ్మవారికి భక్తులు హుండీల ద్వారా సమర్పించిన ఆదాయం రూ.11,77,408లు ఆదాయం వచ్చిందని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎన్.సతీష్ కు మార్ తెలిపారు. ఏలూరు పత్తేబాద శివాలయం కార్యనిర్వహణాధికారి శంకర్ పర్యవేక్షణలో సోమవారం ఉదయం ఆలయంలోని హుండీలను తెరిచి, ఆదాయాన్ని లెక్కించామని ఆయన చెప్పారు. రెండు నెలలకు సంబంధించి ఆదాయం రూ.11,77,408లు వచ్చిందని ఆయన తెలిపారు. ఆలయకమిటీ మాజీచైర్మన్ చల్లగొళ్ళ వెంకటేశ్వరరావు, గరికిముక్కు సర్వేశ్వరరావు, ఆలయ సిబ్బంది, భక్తులు లెక్కింపులో పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో ఓట్ల లెక్కింపునకు ప్రణాళిక

- వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

ఏలూరు,మేజర్ న్యూస్: జూన్ 4వ తేదీన చేపట్టనున్న ఎన్నికల ఓట్ల లెక్కింపు కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పక్కా ప్రణాళికతో చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ కేంద్ర ప్రధాన ఎన్నికల అధికారి రాజీవ్ కుమార్‌కు చెప్పారు. ఢిల్లీలోని కేంద్ర ఎన్నికల కమిషన్ కార్యాలయం నుండి సోమవారం కేంద్ర ఎన్నికల అధికారులు జ్ఞానేష్ కుమార్, డా.సుఖ్బీర్ సింగ్ సందు తో కలిసి కేంద్ర ప్రధాన ఎన్నికల అధికారి రాజీవ్ కుమార్ వివిధ రాష్ట్రాల ఎన్నికల అధికారులు, రిటర్నింగ్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఎన్నికల ఓట్ల కౌంటింగ్ ప్రక్రియపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రధాన ఎన్నికల అధికారి రాజీవ్ కుమార్ మాట్లాడుతూ జూన్, 4వ తేదీన నిర్వహించనున్న ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని పూర్తి పారదర్శకంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా పటిష్ఠమైన ప్రణాళికతో నిర్వహించాలని కేంద్ర ప్రధాన

ఎన్నికల అధికారి రాజీవ్ కుమార్ రాష్ట్రాల ఎన్నికల అధికారులు,రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతవాతావరణంలో ఓట్లు లెక్కింపునకు చర్యలు చేపట్టామన్నారు.

ఓట్ల లెక్కింపు పూర్తయ్యే వరకు బాధ్యతగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్

భీమవరం,మేజర్ న్యూస్: సార్వత్రిక ఎన్నికల్లో ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రారంభం నుంచి పూర్తి అయ్యే వరకు అత్యంత బాధ్యతగా మెలగాలని, దీనికోసం నియమించిన కౌంటింగ్ సిబ్బందిని సమాయత్తం చేయాలని జిల్లా కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ రిటర్నింగ్ అధికారులకు సూచించారు .సోమవారం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్,ఎన్నికల అధికారి సుమిత్ కుమార్ జిల్లాలోని అన్ని నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో కౌంటింగ్ ఏర్పాట్లపై జూమ్ కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలకు లోబడి మాత్రమే ఓట్ల లెక్కింపు ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఎన్నికల కమిషన్ నుండి ఓట్ల లెక్కింపుకు అనుమతి పొందిన సిబ్బంది సంఖ్యకు మించి అదనంగా ఒక్కరిని కూడా వినియోగించడానికి వీలులేదన్నారు. కౌంటింగ్ ప్రారంభమైన సమయం నుండి పూర్తయ్యే వరకు సిబ్బంది ఎవరు కౌంటింగ్ హాల్‌ను వదిలి ఎట్టి పరిస్థితుల్లో బయటకు రాకూడదన్నారు. ప్రత్యేకంగా భోజన విరామం సమయం ఉండదని,

కౌంటింగ్ హాల్లోనే విధుల్లో ఉన్న సిబ్బందికి ఆహారం అందించడం జరుగుతుందన్నారు. చీఫ్ ఎలక్షన్ ఏజెంట్లను కౌంటింగ్ కేంద్రాలకు పిలిచి వారికి ముందుగానే కౌంటింగ్ ఏర్పాట్లను వివరించాలని రిటర్నింగ్ అధికారులకు సూచించారు. .ఈ జూమ్ కాన్ఫరెన్స్ లో జిల్లా జాయింట్ కలెక్టర్ సివి ప్రవీణ్ ఆదిత్య, జిల్లా రెవెన్యూ అధికారి జె.ఉదయభాస్కరరావు, నియోజకవర్గాల నుండి రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

మాజీ మంత్రి ఎర్నేని సీతాదేవి మృతికి సిపిఎం సంతాపం

ఏలూరు,మేజర్ న్యూస్: మాజీమంత్రి, విజయ డైరీ డైరెక్టర్ ఎర్నేని సీతాదేవి మరణం పట్ల సిపిఎం ఏలూరు జిల్లా కమిటీ తరఫున ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి సంతాపం ప్రకటించారు. ఆమె కుటుంబ సభ్యులకి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. సీతాదేవి భర్త, రైతు ఉద్యమ నాయకుడు అయిన ఎర్నేని నాగేంద్రనాథ్ ఇటీవలే మరణించారని తెలిపారు. మీరు ఇరువురు రైతు ఉద్యమంలో ప్రముఖ పాత్ర వహించారని కొనియాడారు. కైకలూరు నియోజకవర్గం, కలిదిండి మండలం,కొండూరు గ్రామానికి చెందిన ఎర్నేని సీతా దేవి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి,విజయ డెయిరీ డైరెక్టర్‌గా పని చేశారని తెలిపారు.

వైభవంగా గణపతి హోమం

పెనుగొండ,మేజర్ న్యూస్: గణపతి కి అత్యంత ప్రీతిపాత్రమైన తిధులలో ప్రధానమైనది చవితి తిది. అయితే ఈ చవితి లేదా చతుర్థి పూజను రెండు రకములుగా ఆచరించెదరు. మొదటిది వరదచతుర్థి, రెండవది సంకష్టహర చతుర్థి అమావాస్య తరువాత వచ్చే చతుర్థిరోజున చేసే వ్రతంను వరదచతుర్థి అని, పౌర్ణమి తరువాత వచ్చే చతుర్థిరోజున చేసే వ్రతంను సంకష్టహర చతుర్థి,సంకటహర చతుర్థి వ్రతం అంటారు.పెనుగొండ పుణ్యక్షేత్రము నందు సంకటహర చతుర్థిని పురస్కరించుకుని సోమవారం స్థానిక గ్రామపంచాయతీ వద్ద కొలువైన సంపత్ వినాయక స్వామివారి ఆలయంలో వైశాఖ బహుళ సంకటహర చతుర్థి పర్వదినం సందర్భంగా గణపతి ఉపనిషత్ అనుసరణీయంగా బ్రహ్మశ్రీ జోశ్యుల ప్రభాకరశర్మ పర్యవేక్షణలో ఆలయ ప్రధాన అర్చకులు కావూరి బాలకృష్ణ శర్మ నేతృత్వంలో ఎనిమిది మంది రుత్వికులు జోశ్యుల అంజనీ కుమార్ (చిట్టి బాబు) , రేగడమిల్లి రఘురామ శర్మ (పాలకొల్లు), పవన్ శర్మ ,చంద్రశేఖర్ శర్మ, నరసింహ శర్మ, చెట్లపల్లి శ్యామ్ లు శ్రీ లక్ష్మీ గణపతి నక్షత్ర, నవగ్రహపూర్వక హోమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తేతలి వెంకట కుమార్ రంగారెడ్డి, శిరీష కృష్ణవేణి దంపతులు పాల్గొన్నారు. హోమానం తరం రుత్వికులు వేదమంత్రాలతో చతుర్వేద స్వస్తి నిర్వహించారు. భక్తులకు ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమం తేతలి శ్రీరామారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు.

శాంతిభద్రతల పరిరక్షణ అందరి బాధ్యత - పెదవేగి పోలీస్ స్టేషన్ను సందర్శించిన ఏఎస్పీ స్వరూపరాణి

పెదవేగి,మేజర్ న్యూస్ : శాంతిభద్రతల పరిరక్షణ అందరి బాధ్యత అని జిల్లా అదనపు ఎస్పీ స్వరూపరాణి అన్నారు. పెదవేగి పోలీస్టేషన్ను సోమవారం సందర్శించిన ఆమె స్టేషన్లో రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్న చిన్న సంఘటనలు మినహా ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయన్నారు. జూన్ 4వ తేదీన జరిగే ఓట్ల లెక్కింపు అనంతరంకూడా ప్రతి ఒక్కరూ ఇదే విధమైన సంయమనంతో వ్యవహరించాలని, శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా ప్రతిఒక్కరూ సహకరించాలని ఆమె సూచించారు. ఎటువంటి గొడవలు, వివాదాలకు తావులేని విధంగా ప్రతి ఒక్కరూ వ్యవహరించాలని,అప్పుడే శాంతిభద్రతల సమస్య అనేది తలెత్తదని ఆమె చెప్పారు. ఎవ్వరైనా కావాలని నిబంధనలు అతిక్రమించి, వ్యవహరిస్తే చర్యలు తప్పవని స్వరూపరాణి హెచ్చరించారు.పఎస్పీవెంటనూజివీడు డీఎస్పీ బి.లక్ష్మయ్య, పెదవేగి సీఐకొండవీటి శ్రీనివాస్కుమార్, ఎస్ఐ బి.రాజేంద్రప్రసాద్ ఉన్నారు.

జిల్లా కేంద్ర గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం

ఏలూరు,మేజర్ న్యూస్: ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గ్రంథాలయ సంస్థ, ఏలూరు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో సోమవారం వేసవి విజ్ఞాన శిక్షణా శిబిరం ఉత్సాహంగా జరుగుతుంది. ఉదయం 8: 00 గంటల నుండి 11: 30 వరకు రిసోర్స్ పర్సన్స్ జి.కళ్యాణి విద్యార్థుల చేత రకరకాల నీతి కథలు, మోరల్ స్టోరీస్, చదివి వినిపించి వాటిలోని సారాంశం లను విద్యార్థుల చేత చెప్పించారు. అనంతరం హేలాపూరి చిల్డ్రన్స్ క్లబ్ టీమ్ సభ్యులు, సెక్రటరీ దుర్గా ప్రసాద్,టాగోర్ రాజా రిసోర్స్ పర్సన్స్ గా విద్యార్థులకు దేశభక్తి గీతాలు (దేశమును ప్రేమించుమన్నా మంచి అన్నది పెంచుమన్నా) అనే దేశభక్తి గీతాల పై అవగాహన కల్పిస్తూ శిక్షణ ను కొనసాగించారు.ప్రముఖ డ్రాయింగ్ టీచర్ ,రిసోర్స్ పర్సన్ కె.శంకర్ పలు రకాల డ్రాయింగ్స్ వేసి (చిత్రలేఖనం) విద్యార్థులకు శిక్షణను కొన సాగిస్తున్నారు.అనంతరం టి.నళినీ రిసోర్సెస్ పర్సన్,సంగీతం టీచర్ విద్యార్థులకు రకరకాల గీతాలపై సింగింగ్,డ్యాన్సింగ్ పై అవగాహన కల్పిస్తూ శిక్షణను

కొనసాగించారు. శిక్షణా శిబిరం కార్యక్రమాలను డిప్యూటీ లైబ్రేరియన్ ఎ.నారాయణరావు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కేంద్ర గ్రంథాలయం సిబ్బంది విటి సందీప్ కుమార్,ఎండీ. ఎ.అస్లాం పాషా,ఎం.కనకదుర్గ, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యా హక్కు చట్టాన్ని కాపాడాలి - ఎస్ఎఫ్ఐ

నరసాపురం,మేజర్ న్యూస్: భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్.ఎఫ్.ఐ) నాయకులు సోమవారం నరసాపురం ఆర్డీవో డాక్టర్ ఎం.ఏ అంబరీష్ ని కలిసి నూతన విద్యా సంవత్సరం మొదలవుతున్న సందర్భంగా విద్యాహక్కు చట్టం 2009 ప్రకారంగా ప్రతి పాఠశాలల యాజమాన్యం చట్ట పరిధిలో తమ పాఠశాలల అడ్మిషన్లు నిర్వహించేలాగా తగిన చర్యలు తీసుకోవాలని, పాఠశాలలలో గాని పాఠశాల యాజమాన్యాలు చెప్పిన ప్రదేశాల్లోనే పుస్తకాలు కొనాలని, క్యాపిటలైజేషన్ ఫీ కట్టాలని తల్లిదండ్రులను ఒత్తిడి చేసి పాఠశాలలు చేస్తున్న వ్యాపారాల పైన శ్రద్ధ పెట్టి అటువంటి కార్యకలాపాలు జరుపుతున్న పాఠశాల యాజమాన్యాల పైన కఠిన చర్యలు తీసుకోవాలని కోరుచు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్.ఎఫ్.ఐ పశ్చిమగోదావరి జిల్లా ఉపాధ్యక్షులు ఎం.డి జాన్ మాట్లాడుతూ విద్యారంగాన్ని అడ్డుపెట్టుకొని తల్లిదండ్రులను బలవంత పెడుతూ వ్యాపారాలు చేస్తున్న పాఠశాలలపై

కఠిన చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎఫ్.ఐ నర్సాపురం టౌన్ సహాయ కార్యదర్శి జి.సిరి, నాయకులు పి.ధనుంజయ్, జి.ధీరజ్, అవినాద్ రాయుడు, ఎన్.అరవింద్ రెడ్డి, ఎం.హేమ సతీష్, వి.హిమ సాయి,ఎన్. కౌశిక్ తదితరులు పాల్గొన్నారు

రంగస్థలం కళాకారుల సంఘం సేవలు ఆదర్శప్రాయం

- సత్య ఆఫ్‌సెట్ అధినేత సత్తి జగదీష్ రెడ్డి

తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్: స్థానిక గీతా మందిరంలో నిర్వహించిన సంఘం 144వ నెల వారి సభా కార్యక్రమానికి సత్య అప్సెట్ అధినేత సత్తి జగదీష్ రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు. అధ్యక్షుడు సూరంపూడి వెంకటరమణ అధ్యక్షుడు వహించారు. నవాబుపాలెం సొసైటీ మాజీ అధ్యక్షుడు పరిమి వీరభద్రరావు జ్యోతి ప్రజ్వలన చేశారు. తెలుగు సాహితీ సమాఖ్య ఉపాధ్యక్షులు గోదావరి ప్రభాకర్ శాస్త్రి, సిఐటియు నాయకులు నాగేశ్వరరావు, విద్యార్థి నాయకుడు గోపి, సంఘ ఉపాధ్యక్షులు మాస బాబురావు, కార్యదర్శి జెకె కృష్ణ, కోశాధికారి టి మురళీకృష్ణ, సాంస్కృతిక సమన్వయకర్తలు సాయిచరణ్ నాగేశ్వరరావు పొన్నాడ ప్రకాష్, గౌరవాధ్యక్షురాలు కే శారద మాట్లాడారు. ఈ సందర్భంగా నటుడు దర్శకుడు ఇటీవల డాక్టరేట్ పొందిన కోపల్లె శ్రీనివాస్‌కు గౌరవ సత్కారం రంగస్థలం కళాకారుడు పిప్పిరి శెట్టి వెంకటేశ్వరరావు నిడదవోలుకు కళా సత్కారం, పెంటపాడు డిఆర్ గోయింకా డిగ్రీ కళాశాల తెలుగు శాఖ అధిపతి డాక్టర్ సుంకర గోపాల్ కు ఉద్యోగ సేవ పురస్కారం అందజేశారు. సీనియర్ హార్మోనియం

కళాకారుడు పిల్యానం గంగాధరకు ఆర్థిక సత్కారం చేశారు. సభకు ముందు వెంకటేశ్వరరావు, జి నాగమణి తదితరులు హరిచంద్ర నాటక దృశ్యాలు ప్రదర్శించారు. స్థానిక కళాకారులు సంగీత విభావరి నిర్వహించారు. బి.వి.ఆర్ కళా కేంద్రం వ్యవస్థాపకుడు బుద్దాల వెంకట రామారావు,ప్రముఖ కళాకారులు సరస్వతుల హనుమంతరావు,దాసరి కాశీ విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు.

కందుకూరి ఆశయాలను అమలు చేయడమే ఆయనకు ఇచ్చే ఘన నివాళి

ఏలూరు,మేజర్ న్యూస్: కందుకూరి వీరేశలింగం ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని వక్తలు అన్నారు. కందుకూరి వీరేశలింగం 105 వ వర్ధంతి సందర్భంగా సి ఆర్ రెడ్డి డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో సోమవారం నిర్వహణ కమిటీ, సర్ సి ఆర్ రెడ్డి విద్యాసంస్థలు తెలుగు విభాగం సంయుక్తంగా కందుకూరి 105వ వర్ధంతి సమాలోచన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏవిఆర్ విజ్ఞాన కేంద్రం,హేలాపురి బాలోత్సవం,సిఆర్ఆర్ విద్యాసంస్థలు, మానవతా, జన విజ్ఞాన వేదిక, హిందూ యువజన సంఘం, జిల్లా రచయితల సంఘం, హేలాపురి కళాకారుల సంక్షేమ సంఘం వంటి 115 సంఘాలతో వర్ధంతి నిర్వహణ కమిటీ ఏర్పడింది. ముందుగా జన విజ్ఞాన వేదిక నాయకులు చేతిపై కర్పూరం వెలిగించి జ్యోతి ప్రజ్వలన చేశారు. అనంతరం కందుకూరి వీరేశలింగం చిత్రపటానికి పూలమాల, పుష్పాలతో నివాళులు అర్పించారు. ప్రముఖ నాట్య చార్యులు పార్వతి రామచంద్రన్ శిష్య బందం, రామానుజ నత్యధార విద్యార్థులు,స్వర్ణ నత్యాలయ విద్యార్థులు పలు నత్య ప్రదర్శనలు చేశారు. విజయవాడకు చెందిన ప్రజా గాయకులు ఆకురాతి జగన్, ప్రజానాట్యమండలి గాయకులు పి మంగరాజు ఆలపించిన గేయాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అలాగే కళాకారుడు హమీద్ ప్రదర్శించిన కందుకూరి వీరేశలింగం ఏకపాత్రాభినయం విశేషంగా ఆకట్టుకుంది. సదస్సుకు ఏ వి ఆర్ విజ్ఞాన కేంద్రం కార్యదర్శి గుడిపాటి నరసింహారావు అధ్యక్షత వహించారు. రిటైర్డ్ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ ఎం జాన్ మిల్టన్ రచించిన "పోలీస్ స్టేషన్ గురించి తెలుసుకోవలసిన విషయాలు అనే పుస్తకాన్ని రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ భగవాన్ రాజుతో కలిసి ఆవిష్కరించిన అనంతరం కె కేశవరెడ్డి రచించిన, హేలాపురి బాలోత్సవం ప్రచురించిన "కార్యశూరుడు కందుకూరి"అనే పుస్తకాన్ని మాజీ ఎమ్మెల్సీ రాము సూర్య రావు చేతుల మీదుగా ఆవిష్కరించారు.

ఉపాధి హామీ చట్టాన్ని సక్రమంగా అమలు చేయాలి

తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్: తాడేపల్లిగూడెం రూరల్ కృష్ణాయ పాలెం, ఉప్పరగూడెంలో ఉపాధి హామీ చట్టాన్ని సమగ్రంగా అమలు చేయాలని,అన్ని గ్రామాల్లో పనులు కల్పించాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కండెల్లి సోమరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కృష్ణయ్యపాలెం,ఉప్పరగూడెం గ్రామాల్లో ఆయన పర్యటించి ఉపాధి కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఉప్పరగూడెంలో కూలీలు మాట్లాడుతూ ఈ ఏడాది ఇప్పటివరకు పనులు చూపించలేదని మే నెల ఆఖరుకి వచ్చిన పనులు సమగ్రంగా కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేశారు అందుకు క్షేత్ర సహాయ సహాయకులు వివరణ అడగగా లీజుకు తీసుకున్న చెరువులు పాట పరిమితి కాలం అవ్వకపోవడం వల్ల పనులు కల్పించలేకపోయామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో జి రంగారావు సిహెచ్ నాగేశ్వరరావు,జి గంగాభవాని,పొట్ల ధనలక్ష్మి, ధర్మయ్య, గంజి లక్ష్మణరావు, కె మేరీ కుమారి,నత్త రాధా,మరపట్ల వెంకటరావు,ఎడవల్లి వేణు తదితరులు పాల్గొన్నారు.

29 న ఛాంబర్స్ కళశాలలో సినర్జీన్ క్యాంపస్ ఇంటర్వ్యూలు

పాలకొల్లు,మేజర్ న్యూస్: స్థానిక భూపతిరాజు రామచంద్రరాజు, గోపాలకృష్ణంరాజు ఛాంబర్స్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 29వ తేదీ బుధవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు సినర్జిన్ లాబ్స్ ఉద్యోగాలు కోసం క్యాంపస్ ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.డి.వెంకటేశ్వర రావు తెలిపారు. ఇంటర్వ్యూకు హాజరు అయ్యే విద్యార్థులు 2022, 2023,2024(ప్రస్తుత ఫైనలియర్ విద్యార్థులు) సంవత్సరాలలో ఏదైనా డిగ్రీ(కెమిస్ట్రీ), పి.జి(కెమిస్ట్రీ) బీటెక్/బిఈ చేసిన విద్యార్థులు అర్హులన్నారు. అభ్యర్థులు విద్యార్హత సర్టిఫికెట్లు, ఆధార్ కార్డు జిరాక్స్ తో పాటు 2 పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో ఇంటర్వ్యూ కి హాజరుకావాలని ప్రిన్సిపల్ తెలిపారు. పూర్తి వివరాలకు కళాశాల ప్లేస్మెంట్ ఆఫీసర్ కె.లక్ష్మణ్ రావు ఫోన్ : 9701394660 లో సంప్రదించాలని సూచించారు.

శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి దేవస్థానంలో లక్ష్మీ గణపతి హోమం

పాలకొల్లు,మేజర్ న్యూస్: వంచారామక్షేత్రం శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానంలో సోమవారం సంకటహర చతుర్థి సందర్భముగా లక్ష్మీగణపతి హోమం నిర్వహించారు ,ఈ లక్ష్మీ గణపతి హోమం లో 19 మంది దంపతులు పాల్గొన్నారు, వీరికి శ్రీస్వామి వారి శేషవస్త్రములు ప్రసాదములు అందజేశారు,ఈ కార్యక్రమములో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు, కార్య నిర్వహణ అధికారి యాళ్ళ సూర్యనారాయణ, తదితరులు పర్యవేక్షణలో జరిగింది.

10 లీటర్ల నాటు సారా స్వాధీనం : ఒకరి అరెస్టు

అగిరిపల్లి,మేజర్ న్యూస్: ఏలూరు జిల్లా ఎస్పి డి.మేరీ ప్రశాంతి ఆదేశాలమేరకు, నూజివీడు డీస్పీ లక్ష్మయ్య పర్యవేక్షణలో,నూజివీడు రూరల్ సీఐ కే.రామ కృష్ణ ఆధ్వర్యంలో ఎస్ ఐ బి సురేంద్ర కుమార్ సిబ్బందితో కలిసి సోమవారంమండల కేంద్రమైన అగిరిపల్లి గ్రామంలో కార్డాన్ సెర్చ్ నిర్వహించారు. ఈ కార్డాన్ సెర్చ్‌లో గౌడ బజార్లో సారా అమ్ముతున్న మరీదు రమాదేవి (భర్త సురేష్)ను అదుపులోనికి తీసుకొని ఆమె వద్ద ఉన్న 10 లీటర్ల నాటు సారాను స్వాధీన పరుచుకొని,ఆమె పై కేసు నమోదు చేశారు. అనంతరం నూజివీడు కోర్టు నందు హాజరు పర్చినట్లు ఎస్ఐ సురేంద్ర కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఐ టి.నాయక్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.